# శ్రీశ్రీశ్రీ సూర్యనారాయణ స్వామివారి నిత్యపూజా విధానము



ధనిష్ఠ పబ్లికేషన్స్, విశాఖపట్నం.

ప్రథమ ముద్రణ : 11-4-2003 శ్రీ స్వభాను - శ్రీరామ నవమి

ప్రతులు : 2,000. వెల : రూ॥ **7-00**

ప్రాప్తిస్థానము :
జగద్గురు మందిరము (ది వరల్డ్ టీచర్ టెంపుల్)
'రాధామాధవమ్', 14-38-02, ముప్పిడి కోలనీ,
విశాఖపట్నం - 530 002.

ముద్రణ :
ఎక్సెలియన్ ప్రింటింగ్ స్కూల్, విశాఖపట్నం-530 016.
ఫోన్ : 2747320.

# ప్రస్తావన

సూర్యోపాసనము అత్యంత ప్రాచీనమైనది. మానవజాతి మొట్ట మొదట నేర్చినది సూర్య నమస్కారము. అతడు ప్రత్యక్షదైవము. ఆదిమానవుల కాలము నుండి నేటి వరకును భూగోళముపై అన్నిజాతులు సూర్యుని ఉపాసించు చున్నవి. కలియుగమున మత ఉద్వేగము, ఉన్మాదము పెరుగుటచే అన్ని జాతులయందు సూర్యుని ఉపాసనము తగ్గినదనియే చెప్పవలెను. కేవలము భరత భూమియందు మాత్రము నేటికిని ఈ సంప్రదాయము నిలచియున్నది. భరత భూమియందు కూడ సంధ్యావందనము అంతకంతకును మరుగైపోవు చున్నది. త్రికాలము లందును సంధ్యావందనము నిర్వర్తించు సత్సంప్ర దాయము నేటి జీవన విధానమున కానరాదు.

సూర్యుని నుండి భూమికిని, భూమి జీవులకును ప్రాణము, తెలివి అందించబడుచున్నవి. మానవుడు ప్రాణ మాధారముగ ఎరుకతో కార్యములను నిర్వర్తించుకొనుటకు భూమిక సూర్యుడే. ఆ సూర్యదేవుని ఉదయమున ఉషా సహితునిగను, మధ్యాహ్నము పద్మినీ సహితునిగను, సాయంకాలము ఛాయా సహితునిగను ప్రార్థించు సంప్రదాయము ఋషులు మనకందించిరి.

భరత ఋషులు చేసిన కృషి అనితరసాధ్యము. వారు సృష్టియందలి సమస్త రహస్యములను తపస్సుచే గ్రహించి అపారమైన ప్రేమతో మానవజాతి కందించిరి. రక రకముల ఉపాసనా విధానముల నందించిరి. కనపడు సూర్యబింబము నుండి వచ్చు వెలుగును 'సవితృ' అనియు, దాని కాధారమగు అవ్యక్తమైన వెలుగు 'ఆదిత్యు'డనియు తెలిపిరి. అదితి అను ప్రజ్ఞ అవ్యక్తమైన మూల ప్రకృతిగను, అందుండి ద్వాదశ ఆదిత్యులు పుట్టుటను, వారి

ఆధారముగ సవితృ మండలములు ఏర్పడుటను, అట్టి మండలముల నుండి వెలుగు గోళములుగ అనేక సూర్యులు పుట్టుటను, వాటి నుండి సూర్య మండలమును, గ్రహములు, జీవులు పుట్టుటను ఋషులు దర్శించి శాస్త్రీయముగ నందించిరి.

మన భూమి జీవులకు, మన సూర్యుడే ముఖద్వారము. అతని నుండే మనకు అవ్యక్తము వ్యక్తముగ ప్రతినిత్యము ప్రసరించి చేతన, తెలివి, ప్రాణములుగా అంది వచ్చుచున్నది. అట్టి అవ్యక్తమైన అదితి లేక మూల ప్రకృతి నుండియే మనమందరము ఉద్భవించినాము. అట్టి మాతృ స్థానమును, మన ఉనికికి ఆధారమైన తత్త్వమును ఆరాధించుట అత్యంత ప్రధానము. అట్టి ఆరాధనే "సంధ్యావందన" మను గాయత్రీ మంత్ర జపము, ధ్యానములుగా మన కందివ్వబడినది.

రామాయణమున కూడ ఆదిత్య తత్త్వమును విశదము చేయు ఘట్టము, సాక్షాత్తు భగవంతుడైన అగస్త్య ఋషిచే రాముని కుపదేశ మీయబడినది. శ్రీరామునికి గాయత్రి ఉపదేశము వశిష్ఠ మహర్షి ద్వారా జరుగగా దానియొక్క విశిష్ఠతను మరల రామునికి అగస్త్య మహర్షి "ఆదిత్య హృదయము"గ ఆవిష్కరించినాడు.

సూర్యోపాసనకు సంబంధించిన వివిధ స్తోత్రములు, పూజా విధానము అందించు సత్సంకల్పము సోదరుడు, ఆప్తుడు అయిన చిరంజీవి సూర్యప్రకాశ రావునకు మేము కలసి ప్రయాణము చేయునపుడు మాఘ మాసమున దేశ రాజధానియగు ఢిల్లీ విమానాశ్రయము నందు ప్రాతః సమయమున కలిగినది. సూర్య ప్రకాశము మరల పామరుల కందివ్వబడుటకై సోదరుడు సూర్య ప్రకాశరావును ఎన్నుకొన్నది. అతని యందు సద్గుణములయొక్క భూమికయే

ఇట్టి సంకల్పములకు తావిచ్చు చున్నది. వినయము, వివేకము, భక్తి, శ్రద్ధ, సౌశీల్యము సోదరుడు ప్రకాశరావునందు నేను దర్శించి, ఆనందించు సద్గుణములు. అతని తల్లితండ్రుల స్మృత్యర్థము అత డిదివరకే ఆంజనేయ స్వామివారి స్తోత్రములను ముద్రణ గావించినాడు. ఈ సంవత్సరమున ఆంజనేయుని గురువగు సూర్యుని ఉపాసనా విధానమును అందించుటకు సంకల్పించినాడు. అతనిట్లే కొనసాగు గాక ! అతని కుటుంబమునకు సూర్యనారాయణ మూర్తి సకల సౌభాగ్యములను ప్రసాదించుగాక !!

ఈ పూజా విధానమును అమరిక చేయుటకు శ్రద్ధతో కృషి చేసిన చిరంజీవి, సోదరుడు కె. శివశంకర్, అతని కుటుంబమునకు కూడ సూర్యనారాయణ మూర్తి ఆయురారోగ్య ఐశ్వర్యముల నిచ్చి సతతము రక్షించుగాక !

ఇందలి పూజా విధానమును కాని, స్తోత్రములను కాని ప్రతి నిత్యము శ్రద్ధాభక్తులతో పఠించు ఆస్తిక జనులకు ప్రాణమును, తెలివిని వృద్ధిచేసి సూర్యదేవుడు కాపాడుగాక ! ఆస్తిక జనులు ప్రతినిత్యము లేక కనీసము ప్రతి ఆదివారము, ప్రత్యేకించి మాఘ మాసమున ఆదివారములలో తప్పక సూర్యోపాసనము గావించి తరింతురు గాక !

**– కె. పార్వతీకుమార్**

శ్రీ స్వభాను – శ్రీరామనవమి
తేది 11–04–2003.



# శ్రీశ్రీశ్రీ సూర్యనారాయణ స్వామివారి
# నిత్యపూజా విధానము

## ధ్యాన శ్లోకము

సప్తాశ్వరథ మారూఢం
ప్రచండం కశ్యపాత్మజమ్ ।
శ్వేతపద్మధరం దేవం
తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

## సూర్య గాయత్రి

ఓం భాస్కరాయ విద్మహే ।
మహద్ద్యుతి కరాయధీమహి ।
తన్నో ఆదిత్యః ప్రచోదయాత్ ॥

## సూర్య మంత్రము

ఘృణి సూర్య ఆదిత్య ఓమ్ ॥

## ప్రాయశ్చిత్త మంత్రము

సూర్యశ్చ మా మన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః । పాపేభ్యోరక్షన్తామ్ । యద్రాత్ర్యా పాపమకార్షమ్ । మనసావాచా హస్తాభ్యామ్ పద్భ్యా ముదరేణశిశ్నా। రాత్రి స్తదవలుమ్పతు। యత్కిఞ్చ దురితం మయి। ఇదమహం మా మమృతయోనౌ। సూర్యేజ్యోతిషి జుహోమి స్వాహా ॥

# ధ్యాన శ్లోకము

జంభారాతీభకుంభోద్భవ మివ దధతః సాంద్రసిందూర రేణుం
రక్తాఃసిక్తాఇవౌఘై రుదయగిరితటీ ధాతు ధారాద్రవస్య
ఆయాంత్యా తుల్యకాలం కమలవనరుచే వారుణావో విభూత్యై
భూయాసుర్భాసయంతో భువనమభినవా భానవో భానవీయాః.

(సంస్కృతం)

ముల్లోకమ్ముల జ్ఞానదీపములు, తమ్ముల్ చిమ్మునూత్నారుణో
త్ఫుల్ల శ్రీలకు నంగరక్షకములున్, పూర్వాద్రి ధాతుద్రవా
భ్యుల్లాసమ్ముల తోడునీడలును, వేల్పుందంతి సిందూర దీ
వ్యల్లీలాకృతులైన భానురుచులైశ్వర్యమ్ము మీ కిచ్చుతన్. (తెలుగు)

తాత్పర్యము : జంభుడను రాక్షసుని సంహరించిన ఇంద్రుడు ఎక్కి వచ్చుచున్న ఐరావతము యొక్క కుంభస్థలమున దట్టముగా పులిమిన సిందూరము రంగువలె తూర్పున ఉదయ సూర్యుని కిరణములు ప్రత్యక్షమగుచున్నవి. అవి ఉదయాద్రి చరియలయందు రాతిపొడల రంగులతో కనుపించుచు రాక్షసుని రక్తముతో తడిసినట్లున్నవి. కోనేళ్ళలో పద్మవనముల వికాస కాంతులతో సమకాలికముగ ఉదయించుచున్న ఈ కాంతులు నిత్య నూతనములు, స్వయం ప్రభలునై, లోకమును వెలిగించుచున్నవి. అట్టి కాంతులు మీకు సకల సంపదలు కలిగించుగాక!

*(మయూరుని సూర్య శతకము నుండి)*

# శ్రీశ్రీశ్రీ సూర్యనారాయణ స్వామివారి నిత్యపూజా విధానము

**ఓం** కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా *(ఈ మూడు నామములు చదువుచు మూడుసార్లు నీటితో ఆచమనము చేయవలెను.)*, గోవిందాయ నమః, విష్ణవే నమః, మధుసూదనాయ నమః, త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః, హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయ నమః, సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, జనార్దనాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీ కృష్ణాయ నమః.

*(తరువాత తన చుట్టును నీరు జల్లుచు ఈ మంత్రము చదువవలెను.)*

ఉత్తిష్ఠంతు భూత పిశాచాః ఏతే భూమి భారకాః ।
ఏతేషా మవిరోధేన బ్రహ్మ కర్మ సమారభే ॥

ఓం భూర్భువస్సువరోమ్.......... ఇతి దిగ్బంధః.

***(సంకల్పము)***

మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, మమ శరీరే వర్తమాన, వర్తిష్యమాన, వాత, పిత్త, కఫోద్భవ, నానా కారణ నిమిత్త జ్వర, క్షయ, పాండు కుష్ఠ శూలాతిసార, ధాతుక్షయ, వ్రణ, మేహ, భగందరాది సమస్తామయ నిధాన హేతు భూత బ్రహ్మ హత్యాది సమస్త పాప వివృత్యర్యర్థం, క్షిప్రమేవ శరీరారోగ్య సిద్ధ్యర్థం శుభే శోభనే ముహూర్తే,

శ్రీ మహావిష్ణో రాజ్ఞయా, ప్రవర్తమానస్య, అద్యబ్రహ్మణః, ద్వితీయ పరార్థే, శ్వేతవరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోర్దక్షిణ దిగ్భాగే, శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే, (ఇక్కడ ఏ రెండు నదుల మధ్యలో నున్న ఆ రెండు నదుల పేర్లు చెప్పవలెను.) ... మధ్య ప్రదేశే, మమ శోభన గృహే, సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర గురుచరణ సన్నిధౌ, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ... నామ సంవత్సరే .... ఆయనే .... ఋతౌ .... మాసే ..... పక్షే .... తిథౌ ..... వాసరే* .... శుభనక్షత్రే శుభయోగే శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్ ...... గోత్రోద్భవః ..... నామధేయః, ధర్మపత్నీ సమేతః, మమ సకుటుంబస్య, క్షేమ స్థైర్య విజయ అభయాయురారోగ్యైశ్వర్యాభి వృద్యర్థం, ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్యర్థం, లోక

కల్యాణార్థం, శ్రీమతః, మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా, హరి హర బ్రహ్మాత్మకస్య । మిత్రాది ద్వాదశ నామాధిపస్య । అరుణాది ద్వాదశ మాసాధిపస్య । ద్వాదశావరణ సహితస్య । త్రయీమూర్తే ర్భగవతః శ్రీ ఉషా పద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి పరబ్రహ్మణః ప్రసాద సిద్ధ్యర్థం। శ్రీ ఉషా పద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి పరబ్రహ్మ ప్రీత్యర్థం । శ్రీ ఉషా పద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ ముద్దిశ్య । సంభవిత నియమేన, సంభవిత ప్రకారేణ, సంభవద్భిర్ద్రవ్యైః పురుషసూక్త విధానేన, తృచ, మానసిక పూజా స్తోత్ర సంపుటితేన యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే *(నీటిని ఉంగరపు వ్రేలితో స్పృశించవలెను).*

(*వాసరే అని ఉన్నచోట ఆ రోజు ఏవారమో చూసుకొని ఆ వారము పేరు ఈ క్రింద వ్రాయబడినట్లుగ చెప్పవలెను. (అట్లే ఋతువు కూడ)

ఆది – భాను; సోమ – ఇందు; మంగళ – భౌమ; బుధ – సౌమ్య; గురు – బృహస్పతి; శుక్ర – భృగు; శని – స్థిర.)

(చైత్ర, వైశాఖములు – వసంత ఋతువు, జ్యేష్ఠ, ఆషాఢములు – గ్రీష్మ ఋతువు, శ్రావణ, భాద్రపదములు – వర్ష ఋతువు, ఆశ్వయుజ, కార్తీకములు – శరదృతువు, మార్గశిర, పుష్యములు – హేమంత ఋతువు, మాఘ, ఫాల్గుణములు – శిశిర ఋతువు.)

*(తరువాత మూడుమారులు గాయత్రీ మంత్రము చదువుచూ చేతిలోనికి నీరు తీసుకొని మంత్రము చదువుట పూర్తి అయిన తర్వాత తర్పణముగా విడువవలెను. తదుపరి ఈ క్రింది మంత్రములతో నాలుగు మారులు తర్పణము ఈయవలెను.)*

సంధ్యాం తర్పయామి, గాయత్రీం తర్పయామి,

బ్రాహ్మీం తర్పయామి, నిమృజీం తర్పయామి.

# షోడశోపచారములు

సహస్రశీర్‌షా పురుషః । సహస్రాక్ష స్సహస్రపాత్ । స భూమిం విశ్వతో వృత్వా । అత్యతిష్ఠ ద్దశాంగులమ్ ॥

శ్లో॥ ఓం పత్రైర్ద్వాదశభిర్యుతే సువిమలే కంఠాంత వర్ణోజ్జ్వలే
హృత్పద్మే కనకప్రభే ఉనిశ మహం శ్రీపద్మినీ వల్లభం ।
ఛాయోషా సహితం ప్రభాకరమముం ఆవాహయామ్యాదరాత్
ధ్యాత్వాజ్ఞాన తమోఽపహం దినకరం శ్రీసూర్యనారాయణం ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః । ఆవాహయామి.

(దేవునిపై అక్షత లుంచవలెను.)

పురుష ఏవేదగ్ం సర్వం । యద్భూతం యచ్చభవ్యం । ఉతామృతత్వ స్యేశానః । యదన్నే నాతిరోహతి ॥

శ్లో॥ ఓం శ్రీమద్రత్నమయూఖజాల వితతం హైమం సుపీఠం విభో
భక్త్యాహం మనసార్పయామి తరణే సంస్థాపయాంఘ్రిద్వయం ।
హైరణ్యాసనమారురుహ్య సతతం సంరక్షలోకానిమాన్
అజ్ఞానాంధ్య విభావసో ! దినమణే ! శ్రీ సూర్యనారాయణ ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః । ఆసనం సమర్పయామి ।

ఏతావానస్య మహిమా । అతో జ్యాయాగ్ంశ్చ పూరుషః । పాదోఽస్య విశ్వాభూతాని । త్రిపా దస్యాఽమృతం దివి ।

శ్లో॥ ఓం పాద్యంహృద్య మమోఘ పుణ్యఫలదం భక్త్యా మయా కల్పితం
కర్పూరాగురు చందనాది సహితం క్షేమం కరం స్వీకురు ।
త్వత్పాదాంబు రుహోద్భవామృత మిదం గృహ్ణామి స్వర్గ ప్రదం
అజ్ఞానాంధ తమిస్రహన్, దినమణే! శ్రీ సూర్యనారాయణ ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః । పాద్యం సమర్పయామి ।

త్రిపా దూర్ధ్వ ఉదై త్పురుషః । పాదోఽ స్యేహాభవా త్పునః । తతో విష్వ జ్వ్యక్రామత్ । సాశనానశనే అభి ।

శ్లో॥ ఓం భోస్వామిన్! కృపయా మయార్పిత మిదం త్వర్ఘ్యం సుపుష్పాన్వితం
దూర్వాగంధకుశాదిభిర్యుత మహో స్వీకుర్వితి ప్రార్థయే ।

సద్భక్తాఘనివారకం భవహరం సాయుజ్య ముక్తిప్రదం
త్వజ్ఞానాంధ తమోఽపహం హృది భజే శ్రీ సూర్యనారాయణం ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః । అర్ఘ్యం సమర్పయామి ।

తస్మా ద్విరా డజాయత । విరాజో అధిపూరుషః । స జాతో అత్యరిచ్యత। పశ్చా ద్భూమి మధో పురః ।

శ్లో॥ ఓం శ్రీజాతీ ఫలగంధ సంయుతమిదం మాణిక్యపాత్రే స్థితం
జాతీ చంపక మల్లికాది కుసుమై స్సంవాసితం చామృతం ।
స్వచ్ఛం చా చమనార్థమర్పిత మిదం దివ్యం గృహాణేతిత్వాం
అజ్ఞానాంధ తమోఽపహం హృదిభజే శ్రీ సూర్యనారాయణ ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః ।
ఆచమనీయం సమర్పయామి ।

ఓం దధిక్రావ్ణ్ణో అకారిషం జిష్ణోరశ్వస్యవాజినః ।
సురభినో ముఖాకరత్ప్రణ ఆయూగ్ంషి తారిషత్ ॥

శ్లో॥ ఓం మధ్వాజ్యేన సమన్వితం చ దధినా నద్రత్నపాత్రే స్థితం
భక్త్యాతే మధుపర్క మర్పిత మిదం హస్తే తవ స్వీకురు ।
శ్రీమద్భక్త జనావన వ్రత! హరే! శ్రీ భాస్కరేత్యన్వహం
అజ్ఞానాంధ తమోఽపహం హృదిభజే శ్రీ సూర్యనారాయణం ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః ।
మధుపర్కం సమర్పయామి ।

యత్పురుషేణ హవిషా । దేవా యజ్ఞ మతన్వత । వసంతో అస్యాసీ దాజ్యమ్ । గ్రీష్మ ఇధ్మ శ్శరద్ధవిః ।

శ్లో॥ ఓం గోక్షీరేణ సమర్పయామి దధినా క్షౌద్రేణ గో సర్పిషా
స్నానం శర్కరయా తవాహ మధునా శ్రీ నారికేళోదకైః ।
స్వచ్ఛైశ్చేక్షురసైశ్చ కల్పిత మిదం తత్త్వం గృహాణార్క! భో
అజ్ఞానాంధ తమిస్రహన్ ! హృదిభజే శ్రీ సూర్యనారాయణ! ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః । పంచామృత స్నానం సమర్పయామి ।

ఓం ఆపోహిష్ఠామయోభువః । తాన ఊర్జే దధాతన । మహేరణాయ చక్షసే । యోవశ్శివ తమో రసః । తస్యభాజయ తేహనః । ఉశతీరివ మాతరః । తస్మా అరంగ మామవో । యస్యక్షయాయ జిన్వథ। ఆపో జనయథాచ నః ॥

శ్లో॥ ఓం గంగా సింధు సరస్వతీ సు యమునా గోదావరీ నర్మదా
తోయై స్స్వచ్ఛతరై స్సుపుష్ప సహితైః కస్తూరికాద్యన్వితైః ।
భక్త్యాఽహం స్నపయామి తేఽంగ మతులం శ్రీ భాస్కరేత్యన్వహం
అజ్ఞానాంధ తమోఽపహం హృదిభజే శ్రీ సూర్యనారాయణం ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః । శుద్ధోదక స్నానం సమర్పయామి ॥

సప్తాస్యాసన్ పరిధయః । త్రిస్సప్త సమిధః కృతాః । దేవాయద్యజ్ఞం తన్వానాః । అబధ్నన్ పురుషం పశుమ్ ।

శ్లో॥ ఓం భక్త్యా తే మనసార్పయామి తరణే! సుక్షౌమ వస్త్రద్వయం
దివ్యాంగం పరిధాయ మామవ విభో దేవాధిసేనార్చిత ।

దుష్పుత్రం తు యథాపితా కరుణయా రక్షేత్తథామాం రవే
అజ్ఞానాంధ విముక్త మాశుకురు భో! శ్రీ సూర్యనారాయణ ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః । వస్త్రయుగ్మం సమర్పయామి ॥

తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్ । పురుషం జాత మగ్రతః । తేన దేవా అయజంత । సాధ్యాఋషయశ్చ యే ।

శ్లో॥ ఓం సౌవర్ణం మనసార్పయామి తరణే! యజ్ఞోపవీతం శుభం ।
భక్త్యా కల్పిత మాదిదేవ! కలుషం మత్కర్మ బంధం హరే ।
త్వాదిత్యం పరమేశ్వరం భవహరం కారుణ్య పూర్ణేక్షణం
అజ్ఞానాంధ తమోహరం హృదిభజే శ్రీ సూర్యనారాయణం ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః ।
యజ్ఞోపవీతం సమర్పయామి ॥

తస్మా ద్యజ్ఞా త్సర్వ హుతః । సంభృతం పృషదాజ్యమ్ । పశూగ్‌స్తాగ్‌శ్చక్రే వాయవ్యాన్ । ఆరణ్యాన్ గ్రామ్యాశ్చయే ।

శ్లో॥ ఓం కస్తూరీ ఘనసార కుంకుమ జటా గోరోచనా ద్యన్వితం ।
దివ్యం చాగురు దేవదారు సహితం శ్రీ చందనం తే విభో ।
భక్త్యాఽహం సువిలేపయామి మనసా సర్వాంగ మిత్యాదరాత్
అజ్ఞానాంధ తమోహరేతి ప్రజపన్ శ్రీ సూర్యనారాయణం ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః ।
చందనం సమర్పయామి ॥

తస్మా ద్యజ్ఞాత్సర్వహుతః । ఋచ స్సామాని జజ్ఞిరే । ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ । యజు స్తస్మా దజాయత ।

శ్లో॥ ఓం దివ్యం రత్నకిరీట కుండల యుగం గ్రైవేయ హారావళిం ।
హైమం తేఽఽంగద యుగ్మ మంబుజ పతే హస్తార్పితే కంకణే ।
సౌవర్ణం కటిసూత్ర మర్పిత మిదం మంజీర యుగ్మం ప్రభో
స్వీకుర్వాదర మేదురేణ మనసా శ్రీ సూర్యనారాయణ ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః । ఆభరణాని సమర్పయామి ॥

తస్మాదశ్వా అజాయంత । యేకేచో భయాదతః । గావోహ జజ్ఞిరే తస్మాత్ । తస్మా జ్జాతా అజావయః ।

శ్లో॥ ఓం జాతీ చంపక మల్లికా కురవకై ర్మందార నీలోత్పలైః
పున్నాగై ర్వకుళై రశోక కుసుమై స్సౌవర్ణ పద్మై శ్శుభైః ।
చామంత్యాది సుమైశ్చ పూజిత మిదం భక్త్యా తవాంఘ్రి ద్వయం
అజ్ఞానాంధ తమోఽపహం భవహరం శ్రీ సూర్యనారాయణ ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః ।
పుష్పాణి పూజయామి ॥

## అంగపూజా

ఓం మార్తాండాయ నమః – పాదౌ పూజయామి ।
ఓం భానవే నమః – గుల్ఫౌ పూజయామి ।
ఓం ఆదిత్యాయ నమః – జానునీ పూజయామి ।
ఓం హంసాయ నమః – ఊరూ పూజయామి ।
ఓం దివాకరాయ నమః – నాభిం పూజయామి ।

ఓం తపనాయ నమః – హృదయం పూజయామి ।

ఓం భాస్కరాయ నమః – కంఠం పూజయామి ।

ఓం జగచ్ఛక్షుషే నమః – నేత్రే పూజయామి ।

ఓం అర్కాయ నమః – లలాటం పూజయామి ।

ఓం సర్వాత్మనే నమః – శిరః పూజయామి ।

ఓం జగన్నాథాయ నమః – సర్వాణ్యంగాని పూజయామి ।

## ద్వాదశ నామపూజా

| | | |
|---|---|---|
| ఓం మిత్రాయ నమః | ఓం ఖగాయ నమః | ఓం విష్ణవే నమః |
| ఓం రవయే నమః | ఓం పూష్ణే నమః | ఓం సవిత్రే నమః |
| ఓం సూర్యాయ నమః | ఓం హిరణ్యగర్భాయ నమః | ఓం అర్కాయ నమః |
| ఓం భానవే నమః | ఓం మరీచియే నమః | ఓం భాస్కరాయనమః. |

# ఆదిత్య హృదయమ్

తతో యుద్ధ పరిశ్రాంతం సమరే చింతయా స్థితమ్ ।
రావణం చాగ్రతో దృష్ట్వా యుద్ధాయ సముపస్థితమ్ ॥

దైవతైశ్చ సమాగమ్య ద్రష్టు మభ్యాగతో రణమ్ ।
ఉపాఽఽగమ్యా బ్రవీద్రామ మగస్త్యో భగవానృషిః ॥

రామ రామ మహాబాహో శృణు గుహ్యం సనాతనమ్ ।
యేన సర్వా నరీ న్వత్స సమరే విజయిష్యసి ॥

*　　　*　　　*

ఆదిత్య హృదయం పుణ్యం సర్వశత్రు వినాశనమ్ ।
జయావహం జపే న్నిత్య మక్షయం పరమం శుభమ్ ॥

సర్వమంగళ మాంగళ్యం సర్వపాప ప్రణాశనమ్ ।
చింతాశోక ప్రశమన మాయుర్వర్ధన ముత్తమమ్ ॥

రశ్మిమంతం సముద్యంతం దేవాసుర నమస్కృతమ్ ।
పూజయస్వ వివస్వంతం భాస్కరం భువనేశ్వరమ్ ॥

సర్వ దేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః ।
ఏష దేవాసురగణాన్ లోకాన్ పాతిగభస్తిభిః ॥

ఏష బ్రహ్మా చ విష్ణుశ్చ శివః స్కంధః ప్రజాపతిః ।
మహేంద్రో ధనదః కాలో యమః సోమో హ్యపాం పతిః॥

పితరో వసవః సాధ్యా హ్యశ్వినౌ మరుతో మనుః ।
వాయుర్వహ్నిః ప్రజాప్రాణా ఋతుకర్తా ప్రభాకరః ॥

ఆదిత్యః సవితా సూర్యః ఖగః పూషా గభస్తిమాన్ ।
సువర్ణ సదృశో భానుః స్వర్ణ రేతా దివాకరః ॥
హరిదశ్వః సహస్రార్చిః సప్తసప్తి ర్మరీచిమాన్ ।
తిమిరోన్మథనః శమ్భుస్త్వష్టా మార్తాండ అంశుమాన్ ॥
హిరణ్యగర్భః శిశిర స్తపనో భాస్కరో రవిః ।
అగ్నిగర్భోఽదితేః పుత్రః శంఖః శిశిరనాశనః ॥
వ్యోమనాథ స్తమోభేదీ ఋగ్యజు స్సామపారగః ।
ఘనవృష్టి రపాంమిత్రో వింధ్యవీధీ ప్లవంగమః ॥
ఆతపీ మండలీ మృత్యుః పింగళః సర్వతాపనః ।
కవి ర్విశ్వో మహాతేజా రక్తః సర్వభవోద్భవః ॥

నక్షత్ర గ్రహ తారాణా మధిపో విశ్వభావనః ।
తేజసా మపి తేజస్వీ ద్వాదశాత్మన్ నమోఽస్తుతే ॥
నమః పూర్వాయ గిరయే పశ్చిమా యాద్రయే నమః ।
జ్యోతిర్గణానాం పతయే దినాధిపతయే నమః ॥
జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమో నమః ।
నమో నమః సహస్రాంశో ఆదిత్యాయ నమో నమః ॥
నమ ఉగ్రాయ వీరాయ సారంగాయ నమో నమః ।
నమః పద్మ ప్రబోధాయ మార్తాండాయ నమో నమః ॥
బ్రహ్మేశా నాచ్యుతేశాయ సూర్యా యాఽదిత్య వర్చసే ।
భాస్వతే సర్వభక్షాయ రౌద్రాయ వపుషే నమః ॥

తమోఘ్నాయ హిమఘ్నాయ శత్రుఘ్నా యామితాత్మనే ।
కృతఘ్నఘ్నాయ దేవాయ జ్యోతిషాం పతయే నమః ॥
తప్త చామీకరాభాయ వహ్నయే విశ్వకర్మణే ।
నమస్త మోఽభినిఘ్నాయ రుచయే లోకసాక్షిణే ॥
నాశయత్యేష వైభూతం తదేవ సృజతి ప్రభుః ।
పాయత్యేష తపత్యేష వర్షత్యేష గభస్తిభిః ॥
ఏష సుప్తేషు జాగర్తి భూతేషు పరినిష్ఠితః ।
ఏష ఏవాగ్నిహోత్రంచ ఫలం చై వాగ్నిహోత్రిణామ్ ॥
వేదాశ్చ క్రతవశ్చైవ క్రతూనాం ఫలమేవ చ ।
యాని కృత్యాని లోకేషు సర్వ ఏష రవిః ప్రభుః ॥

ఏన మాపత్సు కృచ్ఛ్రేషు కాంతారేషు భయేషు చ ।
కీర్తయన్ పురుషః కశ్చి న్నావసీదతి రాఘవ ॥
పూజయ స్వైన మేకాగ్రో దేవదేవం జగత్పతిమ్ ।
ఏత త్త్రిగుణితం జప్త్వా యుద్ధేషు విజయిష్యసి ॥

*    *    *

అస్మిన్ క్షణే మహాబాహో రావణం త్వం వధిష్యసి ।
ఏవ ముక్త్వా తదాఽగస్త్యో జగామ చ యథాగతమ్ ॥
ఏతచ్ఛ్రుత్వా మహాతేజా నష్టశోకోఽభవత్తదా ।
ధారయామాస సుప్రీతో రాఘవః ప్రయతాత్మవాన్ ॥

ఆదిత్యం ప్రేక్ష్య జప్త్వాతు పరం హర్ష మవాప్తవాన్ ।
త్రిరాచమ్య శుచిర్భూత్వా ధనురాదాయ వీర్యవాన్ ॥

రావణం ప్రేక్ష్య హృష్టాత్మా యుద్ధాయ సముపాగమత్ ।
సర్వయత్నేన మహతా వధే తస్య ధృతోఽభవత్ ॥

అధరవిరవద న్నిరీక్ష్య రామం ముదితమనాః పరమం ప్రహృష్యమాణః ।
నిశిచరపతి సంక్షయం విదిత్వా సురగణ మధ్యగతో వచస్త్వరేతి ॥

# సూర్యాష్టోత్తరము

1. అరుణాయ శరణ్యాయ కరుణారస సింధవే ।
అసమాన బలా యార్తరక్షకాయ నమో నమః ॥

2. ఆదిత్యాయాఽదిభూతాయ అఖిలాగమవేదినే ।
అచ్యుతాయాఖిలజ్ఞాయ అనంతాయ నమో నమః ॥

3. ఇనాయ విశ్వరూపాయ ఇజ్యాయేంద్రాయ భానవే ।
ఇందిరామందిరాప్తాయ వందనీయాయ తే నమః ॥

4. ఈశాయ సుప్రసన్నాయ సుశీలాయ సువర్చసే ।
వసుప్రదాయ వసవే వాసుదేవాయ తే నమః ॥

5. ఉజ్జ్వలాయోగ్రరూపాయ ఊర్ధ్వగాయ వివస్వతే ।
ఉద్యత్కిరణజాలాయ హృషీకేశాయ తే నమః ॥

6. ఊర్జస్వలాయ వీరాయ నిర్జరాయ జయాయ చ ।
ఊరుద్వయాభావ రూపయుక్త సారథయే నమః ॥

7. ఋషివన్ద్యాయరుగ్ఘన్త్రే ఋక్షచక్రధరాయ చ ।
ఋజుస్వభావచిత్తాయ నిత్యస్తుతాయ తే నమః ॥

8. ౠకారమాతృకా వర్ణరూపా యోజ్జ్వల తేజసే ।
ఋక్షాధినాథమిత్రాయ పుష్కరాక్షాయ తే నమః ॥

9. లుప్తదంతాయ శాంతాయ కాంతిదాయ ఘనాయ చ ।
కనత్కనకభూషాయ ఖద్యోతాయ నమో నమః ॥

10. లూనితాఖిల దైత్యాయ సత్యానంద స్వరూపిణే ।
అపవర్గప్రదా యార్త శరణ్యాయ నమో నమః ॥

11. ఏకాకినే భగవతే సృష్టిస్థిత్యంతకారిణే ।
గుణాత్మనే ఘృణిభృతే బృహతే బ్రహ్మణే నమః ॥

12. ఐశ్వర్యదాయ శర్వాయ హరిదశ్వాయ శౌరయే ।
దశదిక్సంప్రకాశాయ భక్తవశ్యాయ తే నమః ॥

13. ఓజస్కరాయ జయినే జగదానంద హేతవే ।
జన్మమృత్యుజరావ్యాధి వర్జితాయ నమో నమః ॥

14. ఔన్నత్యపదసంచార రథస్థా యా సురారయే ।
కమనీయ కరాయాబ్జ వల్లభాయ నమో నమః ॥

15. అంతర్బహిః ప్రకాశాయ అచింత్యాయాత్మరూపిణే ।
అచ్యుతాయామరేశాయ పరస్మై జ్యోతిషే నమః ॥
16. అహస్కరాయ రవయే హరయే పరమాత్మనే ।
తరుణాయ వరేణ్యాయ గ్రహాణాం పతయే నమః ॥
17. ఓం నమో భాస్కరా యాదిమధ్యాన్త రహితాయ చ ।
సౌఖ్యప్రదాయ సకల జగతాం పతయే నమః ॥
18. నమస్సూర్యాయ కవయే నమో నారాయణాయ చ ।
నమో నమః పరేశాయ తేజోరూపాయ తే నమః ॥
19. ఓం శ్రీం హిరణ్యగర్భాయ ఓం హ్రీం సంపత్కరాయ చ ।
ఓం ఐమిష్టార్థదాయాను ప్రసన్నాయ నమో నమః ॥

20. శ్రీమతే శ్రేయసే భక్తకోటి సౌఖ్యప్రదాయినే ।
నిఖిలాగమ వేద్యాయ నిత్యానందాయ తే నమః ॥

21. యో మానవస్సంతత మర్కమర్చయన్ప్రతేత్ప్రభాతే విమలేన చేతసా ।
ఇమాని నామాని చ తస్య పుణ్యమాయుర్ధనం ధ్యానముపైతి
నిత్యమ్॥

22. ఇమం స్తవం దేవవరస్య కీర్తయేచ్ఛృణోతి
యోఽయం సుమనాస్సమాహితః ।
స ముచ్యతే శోకదవాగ్ని సాగరా
ల్లభేత సర్వాన్మనసో యథేప్సితాన్ ॥

# సూర్యాష్టకము

1. ఆదిదేవ నమస్తుభ్యం – ప్రసీద మమ భాస్కర ।
దివాకర నమస్తుభ్యం – ప్రభాకర నమోఽస్తుతే ॥

2. సప్తాశ్వ రథమారూఢం – ప్రచండం కశ్యపాత్మజం ।
శ్వేతపద్మ ధరందేవం – తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

3. లోహితం రథమారూఢం – సర్వలోక పితామహం ।
మహాపాపహరం దేవం – తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

4. త్రైగుణ్యం చ మహాశూరం – బ్రహ్మవిష్ణు మహేశ్వరమ్ ।
మహాపాపహరం దేవం – తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

5. బృంహితం తేజసాం పుంజం – వాయు రాకాశ మేవ చ ।
ప్రియంచ సర్వలోకానాం – తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

6. బంధూకపుష్ప సంకాశం – హారకుండల భూషితం ।
ఏకచక్రధరం దేవం – తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

7. తం సూర్యం లోకకర్తారం – మహాతేజః ప్రదీపనమ్ ।
మహాపాపహరం దేవం – తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

8. తం సూర్యం జగతాం నాథం – జ్ఞానప్రాకాశ్య మోక్షదమ్ ।
మహాపాపహరం దేవం – తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

# ఆదిత్య కవచము

ఓం అస్య శ్రీ కవచస్తోత్ర మహామంత్రస్య । యాజ్ఞవల్క్య మహాఋషిః । అనుష్టుప్ జగతీచ్ఛందః । ఘృణిరితి బీజమ్ । సూర్య ఇతి శక్తిః । ఆదిత్య ఇతి కీలకమ్ । శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ ప్రీత్యర్థే జపే వినియోగః ॥

## ధ్యానమ్

ఓం ఉదయాచల మాగత్య వేదరూప మనామయమ్ ।
తుష్టావ పరయా భక్త్యావాలఖిల్యాది భిర్వృతమ్ ॥
దేవాసురై స్సదా వంద్యం గ్రహైశ్చ పరివేష్టితమ్ ।
ధ్యాయన్ స్తువన్ పఠన్ నామయస్సూర్యకవచం సదా ॥

ఓంఘృణిః పాతు శిరోదేశం సూర్యః ఫాలంచ పాతుమే ।
ఆదిత్యో లోచనే పాతు శ్రుతీపాతు ప్రభాకరః ॥

ఘ్రాణం పాతుసదాభాను రర్కః పాతు ముఖంతథా ।
జిహ్వాంపాతు జగన్నాథః కంఠం పాతు విభావసుః ॥

స్కంధౌ గ్రహపతిః పాతు భుజౌపాతు ప్రభాకరః ।
అహస్కరః పాతు హస్తౌ హృదయంపాతు భానుమాన్ ॥

మధ్యం చ పాతు సప్తాశ్వో నాభింపాతు నభోమణిః ।
ద్వాదశాత్మా కటిః పాతు సవితా పాతు సక్థినీ ॥

ఊరూపాతు సురశ్రేష్ఠో జానునీ పాతు భాస్కరః ।
జంఘేపాతు చ మార్తాండో గుల్ఫౌపాతు త్విషాంపతిః ॥

పాదౌ బ్రధ్న స్సదాపాతు మిత్రోఽపి సకలం వపుః ।
వేదత్రయాత్మక! స్వామిన్ నారాయణ జగత్పతే ॥

ఆయాత యామం తం కంచిద్వేదరూపః ప్రభాకరః ।
స్తోత్రేణానేన సంతుష్టో వాలఖిల్యాది భిర్వృతః ॥

సాక్షాద్వేదమయో దేవో రథారూఢ స్సమాగతః ।
తం దృష్ట్వా సహసోత్థాయ దండవత్ప్రణమన్ భువి ॥

కృతాంజలిపుటో భూత్వా సూర్యస్యాగ్రేస్తుతిస్తదా ।
వేదమూర్తి ర్మహాభాగో జ్ఞాన దృష్టిర్విచార్య చ ॥

బ్రహ్మణా స్థాపితం పూర్వం యాతయామ వివర్జితం ।
సత్యప్రధానం శుక్లాఖ్యం వేదరూప మనామయం ॥

శబ్దబ్రహ్మ మయంవేదం సత్కర్మ బ్రహ్మావాచకం ।
మునిమధ్యాపయామాస ప్రథమం సవితా స్వయం ॥

తేన ప్రథమ దత్తేన వేదేన పరమేశ్వరః ।
యాజ్ఞవల్క్యో మునిశ్రేష్ఠః కృతకృత్యో భవత్తదా ॥

ఋగ్యాది సకలాన్ వేదాన్ జ్ఞాతవాన్ సూర్యసన్నిధౌ ।
ఇదం ప్రోక్తం మహాపుణ్యం పవిత్రం పాపనాశనం ॥

యః పఠే చ్ఛృణుయాద్వాపి సర్వ పాపైః ప్రముచ్యతే ।
వేదార్థ జ్ఞాన సంపన్న స్సూర్యలోక మవాప్నుయాత్ ॥

యత్పురుషం వ్యదధుః । కతిధా వ్యకల్పయన్ । ముఖంకి మస్య కౌ బాహూ । కా వూరూ పాదా వుచ్యేతే ।

శ్లో॥ ఓం కర్పూరాగురు రోచనాది సహితం గోసర్పిషా లోడితం
లాక్షాగుగ్గులు మిశ్రితం పరమహో భక్త్యానుమయా నిర్మితం ।
ధూపం స్వీకురు భాస్కరేతి సతతం సంప్రార్థయా మ్యాదరా
దజ్ఞానాంధ తమోవినాశ నిపుణం శ్రీ సూర్యనారాయణం ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః । ధూప మాఘ్రాపయామి ॥

బ్రాహ్మణోఽస్య ముఖమాసీత్ । బాహూ రాజన్యః కృతః । ఊరూ తదస్య యద్వైశ్యః । పద్భ్యాగ్ం శూద్రో అజాయత ।

శ్లో॥ ఓం అజ్ఞానాంధ తమోవినాశక మిదం సాజ్యం త్రివర్త్యన్వితం
రత్నాలంకృత హేమపాత్ర నిహితం స్వాంతేన సంకల్పితం ।
దీపం స్వీకురు భక్తవత్సల! రవే! మాం పాహిపాహీత్యహం
అజ్ఞానాంధ తమోఽపహం హృదిభజే శ్రీ సూర్యానారాయణం ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః । దీపం దర్శయామి ॥

చంద్రమా మనసో జాతః । చక్షోస్సూర్యో అజాయత । ముఖా దింద్రశ్చాగ్నిశ్చ । ప్రాణా ద్వాయు రజాయత ।

శ్లో॥ ఓం ముక్తా విద్రుమ పద్మరాగ ఖచితే సౌవర్ణ పాత్రే స్థితం
శాల్యన్నం ఘృత సూపపాయస ఘృతా పూపాది భక్ష్యైర్యుతం ।

ఏలా జీరక హింగు నాగరయుతైశ్శాకై ర్యుతం భుజ్యతా
మజ్ఞానాంధ్య తమో వినాశక! రవే! శ్రీ సూర్యనారాయణ! ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః । మహానైవేద్యం సమర్పయామి ॥

నాభ్యా ఆసీ దంతరిక్షమ్ । శీర్ష్ణోద్యౌస్సమ వర్తత । పద్భ్యాగ్ం భూమిర్దిశ శ్రోత్రాత్ । తథాలోకాగ్ం అకల్పయన్ ।

శ్లో॥ ఓం కస్తూరీ ఘనసార కుంకుమ లవంగైలా సుపూగీఫలైః
ముక్తాచూర్ణయుతై స్సువర్ణ కలితైస్తాంబూల పర్ణైశ్శుభైః ।
యుక్తం కల్పిత మాత్మనార్పిత మిదం తాంబూల మాసేవ్యతాత్
అజ్ఞానాంధ తమోరిపుర్దినకర శ్రీ సూర్యనారాయణః ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః । తాంబూలం సమర్పయామి ॥ తాంబూల చర్వణానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి ॥

వేదాహ మేతమ్ పురుషం మహాంతమ్ । ఆదిత్యవర్ణం తమసస్తు పారే । సర్వాణి రూపాణి విచిత్య ధీరః । నామాని కృత్వాஉభివదన్ యదాస్తే ।

శ్లో॥ ఓం శ్రీ మన్మానస రత్నపాత్ర విహితైః కర్పూర దీపాళిభిః
బ్రహ్మోపేంద్ర మహేంద్ర శంకరముఖైర్దేవైః కిరీటోల్లస ।
ద్రత్నైర్దీపిత పాదపద్మయుగళం నీరాజితం చాత్మనా
ధ్యాత్వాஉజ్ఞాన తమోహరం హృదయగం శ్రీ సూర్యనారాయణం ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః ।
నీరాజనం సమర్పయామి ॥

## శ్రీ సూర్య మంగళాష్టకమ్

1 శ్రీ హర్షవల్లీవాసః శ్రీః ఛాయోషా పద్మినీయుతః ।
సూర్యనారాయణో దేవో దద్యాన్నో మఙ్గళం సదా ॥

2 సప్తాశ్వరథమారోహ న్ననూరు రథసారథిః ।
మాతరాదిభి రన్వితో దద్యాన్నో మఙ్గళం సదా ॥

3 సమస్త జగతామూర్తిం నాశయన్పాతి సర్వదా ।
ఆయుర్దదాతి సవితా దద్యాన్నో మఙ్గళం సదా ॥

4 శ్రీసూర్యదేవ త్వన్నామ జపేనార్తి భయంనవై ।
సంకీర్తయేత త్త్వన్నామ తస్మాత్త్వం మఙ్గళంకురు ॥

5 వేదవేదాన్త సంవేద్యః సహస్రకర ధారకః ।
సహస్రపత్ర సంవాసః దదాతు మమ మఙ్గళమ్ ॥

6 ఆదిమధ్యాన్త శూన్యస్త్వం నిత్యసత్య స్వరూపకః ।
రమ్యతేజః స్వరూపస్త్వం దదాతు శుభమఙ్గళమ్ ॥

7 ఆద్యస్త్వం నిదవద్యస్త్వం త్వమేవాఖిల బోధకః ।
త్వమేవ జగదాధార స్తస్మాత్త్వం మఙ్గళంకురు ॥

8 మఙ్గళాష్టక మిదం పుణ్యం యః పఠేద్భక్తిమాన్నరః ।
స సూర్యలోక మాప్నోతి సత్యం సత్యం నసంశయః ॥

ఓం భాస్కరాయ విద్మహే । మహద్ద్యుతి కరాయధీమహి । తన్నో ఆదిత్యః ప్రచోదయాత్ ॥

శ్లో॥ ఓం శ్రీ సంక్రందన ముఖ్యదైవత కిరీటోద్యన్మయూఖా వృతం
పాదాంభోరుహ యుగ్మమంబరమణే! వందేఽ నిశం తే విభో ।
యద్ధాత్రా లిఖితం దురక్షర తతిం హంతీత్యహం నిశ్చయా
దజ్ఞానాంధ తమోఽ పహం హృదిభజే త్వాం సూర్యనారాయణ! ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః । ప్రదక్షిణం సమర్పయామి ॥

ఓం ఉద్యన్నద్య మిత్రమహః । ఆరోహన్నుత్తరాం దివం । హృద్రోగం మమ సూర్య । హరిమాణం చ నాశయ । శుకేషు మే హరిమాణం రోపణాకా సుదధ్మసి ॥

శ్లో॥ ఓం శ్రీ సూర్యాయ నమో నమో గుణవతే మిత్రాయ తే భానవే
ఆదిత్యాయ మరీచయే ద్యుమణయే సూరాయ హంసాయతే ।
నౌమి శ్రీపద పంకజం కలిమల ప్రధ్వంస దక్షం తవ
అజ్ఞానాంధ తమోరిపో గ్రహపతే! శ్రీ సూర్యనారాయణ! ॥

శ్రీ ఉషాపద్మినీచ్ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః । సాష్టాంగ నమస్కారాణి సమర్పయామి ॥

# సూర్య దండకము

ఓం శ్రీ సూర్యనారాయణా వేదపారాయణా లోకరక్షామణీ దైవచూడామణీ, యాత్మరక్షామణీ త్వం నమో పాపశిక్షా, నమో విశ్వభర్తా నమో విశ్వకర్తా నమో దేవతా చక్రవర్తీ పరబ్రహ్మమూర్తీ త్రిలోకైకనాథా, మహాభూత భేదంబులు న్నీవయై, బ్రోతువెల్లప్పుడున్ భాస్కరా, పద్మినీవల్లభా, గానలోలా, త్రిమూర్తి స్వరూపా, విరూపాక్షనేత్రా, మహాదివ్యగాత్రా, అచింత్యావతారా, నిరాకార, ధీరా, పరాకయ్య యో యయ్య తాపత్రయా భీలదావాగ్ని రుద్రాతనూద్భూత మింపార గంభీర సంభావితానేక కామాద్యనేకంబులుందాక నేకాకినై చిక్కి, యేదిక్కునుం గానగాలేక యున్నాడ, నీవాడనో తండ్రి జేగియమానా కటాక్షంబులన్ నన్ను గృపాదృష్టి వీక్షించి రక్షించువేగన్ మునీంద్రాది వంద్యా

జగన్నేత్రమూర్తీ ప్రచండ స్వరూపుండవై యొంటి సారథ్యమున్ గుంటి యశ్వంబు లేడింటిని న్పొంటి చక్రంబునందాల్చి మార్తాండ రూపుండవై చెండవా రాక్షసాధీశులన్ గాంచి కర్మానుసారంబుగా దోషజాలంబులన్ ద్రుంచి కీర్తిన్ ప్రతాపంబులన్ మించి, నీ దాసులంగాచి యిష్టార్థముల్ గూర్తువో దృష్టివేల్పా! మహాపాప కర్మాలకున్నాలయంబైన యీ దేహభారంబైణా భారంబుగానీక శూరోత్తమా యొప్పులుం తప్పులుం నేరముల్మాని సహస్రాంశువైనట్టి నీ కీర్తి కీర్తింప నేనేర్తునా ద్వాదశాత్మా దయాళుత్వమున్ జూపినా యాత్మ భేదంబులన్ బాపి పోషింప నీవంతు నిన్ శేషభాషాధిపుల్ పొగడగాలేరు నీ దివ్యరూప ప్రభావంబు గానంగ నేనెంత యెల్లప్పుడున్ స్వల్పజీవుండనౌదున్ మహాకష్టుడన్ నిష్టయున్ లేదు నీపాద పద్మంబులేసాక్షి దుశ్చింతలన్ బాపి నిశ్చింతతన్ చేయవే కామితార్థ ప్రదాయీ మహిన్ నిన్ను

గీర్తించి ఎన్నన్ మహాజన్మ జన్మాంతర వ్యాధి దారిద్ర్యముల్ పోయి కామ్యార్థముల్ కొంగుబంగారు తంగేడు జున్నయి ఫలించున్ భాస్కరద్యుతే నమస్తే నమస్తే నమః ॥

**ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥**



# DHANISHTA PUBLICATIONS

## by Master K. PARVATHI KUMAR

*The following books are available in: English (E), German (G), Spanish (S), French (F), Hebrew (H), Telugu (T) and Hindi (Hi) Kannada (K) languages.*

**BOOKLETS:**

| | | |
|---|---|---|
| 1. | LORD MAITREYA -The World Teacher | E/G/S/F |
| 2. | THE WHITE LOTUS | E/G/S |
| 3. | WISDOM BUDS | E/G/S |
| 4. | SPIRITUALISM, BUSINESS & MANAGEMENT | E/G/S |

| | | |
|---|---|---|
| 5. | THE PATH OF SYNTHESIS | E |
| 6. | THE ETHERIC BODY | E/G/S |
| 7. | MARIA MAGDALENA | E/G/S |
| 8. | TIME THE KEY | E/G/S |
| 9. | LISTENING TO THE INVISIBLE MASTER | E/G/S/F/H |
| 10. | GOOD FRIDAY | E/G/S/F/H |
| 11. | BHRIKTA RAHITA TARAKA RAJA YOGAMU | T/K |

**BOOKS:**

| | | |
|---|---|---|
| 12. | MITHILA –A New Age Syllabus | E/G/S |
| 13. | THE AQUARIAN MASTER | E/G/S |
| 14. | SOUND –The Key & its Application | E/G/S |
| 15. | ASHRAM LEAVES | E/G/S |

| | | |
|---|---|---|
| 16. | SANKHYA –The Sacred Doctrine | E/G/S |
| 17. | VENUS –The Path to Immortality | E/G/S |
| 18. | THEOSOPHICAL MOVEMENT | E/G/S |
| 19. | SHIRDI SAY SAYINGS | E/G/S |
| 20. | SPIRITUALITY IN DAILY LIFE | S |
| 21. | THE MASTERS OF WISDOM | S |
| 22. | MEDITATION & GAYATRI | S |
| 23. | WISDOM TEACHINGS OF VIDURA | E/G/S |
| 24. | ON HEALING | E/G/S |
| 25. | SPIRITUAL FUSION OF EAST & WEST | E |
| 26. | SRI SASTRY GARU | E/G/S/F |
| 27. | THE AQUARIAN CROSS | E/G/S |
| 28. | HERCULES –The Man & the Symbol | E/G/S |

| | | |
|---|---|---|
| 29. | MANTRAMS –Their Significance & Practice | E/G/S |
| 30. | SRI DATTATREYA | E/G/S/T/HI |
| 31. | SATURN –The Path to Systematised Growth | E/S |
| 32. | JUPITER –The Path of Expansion | E/S |
| 33. | MASTER E.K. –The New Age Teacher | E/G/S |
| 34. | AMANASAKUDU | T/K |
| 35. | VRUTRASURA RAHASYAM | T |
| 36. | THE DOCTRINE OF ETHICS | E |
| 37. | SARASWATHI - THE WORD | E |
| 38. | DHANAKAMUNI KATHA | T |

# ద్వాదశాదిత్య మంత్రము
# శ్రీ సూర్య పూజా విధానము

ఓం

మిత్ర – రవి – సూర్య

భాను – ఖగ – పూష్ణ

హిరణ్యగర్భ – మరీచ

విష్ణు – సవితృ

అర్క – భాస్కరభ్యోనమః